ప్రధానిక

# విడని బంధం

సాయంసమయం. చల్లనిగాలులు వీస్తున్నాయి. సన్నజాజి పందిరిక్రింద అస్వస్థమనస్కంగా నిల్చొని ఎండినఆకులను గిల్లుతూంది విజయ. గాలికి ఆమె పల్లని ముంగురులు చెదిరి ఫాలభాగం మీదికి అలవోకగా పడ్తూలేస్తున్నాయి. వికసించిన జాజులు సమసౌరభాన్ని నలుదెసల వెదజల్లుతున్నాయి. విజయ హృదయం మాత్రం ఏదో తెలియని బాధతోనిండి అల్లకల్లోలంగా ఉంది. తనలోతానే ఏమిచేసిందో తలపోస్తూంది. వివాహమయి తను కాపురానికి వచ్చిరెండేళ్ళయినా, వారు ఒక్కనాడైనా ఆప్యాయంగా పిల్చిప్రేమతో అక్కునచేర్చుకున్నదిలేదు. తనంతటి భాగ్యానికి ఈ జన్మలో నోచుకోలేదేమో? తనెంతోవారితో చనువుగా ఉండాలని యత్నిస్తుందో వారుతన సంత తప్పించుకు తిరుగుతుంటారు. తనకిలాంటప్పుడు ఎంతప్రయత్నించిన లాభమేమి? వివాహానంతరం ప్రతిస్త్రీఏదీ వాంఛిస్తుందో అదేతనకు గగనకుసుమ మయింది తనను ఇష్టపడి వివాహం చేసుకొని ఎందుకిలా చిత్రవధ చేస్తున్నారు? తనేమ దోషం చేసిందని ఈశిక్ష? ఒకవేళ పొరపాటున తెలియకచేసిఉంటే తెలియచెప్తే తను సరిదిద్దుకొనేదికాదా?

భగవాన్! నిర్మలమైన నా జీవితకాసారంలో ఎందుకీ విషమ సమస్యను సృష్టించి కలుషితం చేస్తున్నావ్? అనిశబ్ద వాతావరణంలో బోరున విలపించి మనసు తేలిక చేసుకుంది విజయ.

X X X X

చీకటి మసక మసకగా క్రమ్ముకుంటున్నది. పక్షులు రెక్కల శబ్దంచేస్తూగూళ్ళు చేరుకుంటున్నాయి. "సోఫా"లో వాలుగా పడుకొని భరద్వాజగారి "పాకుడురాళ్ళు" నవల చదువుతున్న విజయ బూట్లచప్పుడుతో తలెత్తిచూచింది. వేణు "పాకెట్"తో లోపలికొస్తూ విజయవంక సూటిగా చూడాడు వేణు. చూపులు భరించలేక లేచిపోతున్నంతలో వేణు "సోఫా"లో కూర్చొని బూటు విప్పుకుంటూ "ఇదిగో విజయా" అంటూ పాకెట్ అందించాడు. విజయ మౌనంగా నడిచివచ్చి "పాకెట్" అందుకుంటూ విషాదంగా వేణు నేత్రాలలోకి చూచింది. విషాదభరితమయిన ఆమె నేత్రాలలోకి చూడలేక ఎటోచూస్తూ అడిగాడు వేణు. విజయా! ఏం అలాఉన్నావు? సుస్తీగాఉందా?" అర్థంలేని ఆప్రశ్నకు క్షణం విజయ నివ్వెరపోయి తేరుకుంటూ "కొత్తగా అడుగుతున్నారే. నాకేంబాగలేక అక్షణంగాఉంది." అంటూ

కుమారి కోవెలకుంట్ల అరుణ

తనగదికేసి నడుస్తున్న విజయనుచూచివేణు బాధతో నిట్టూర్చాడు... విజయ 'పాకెట్' విప్పి చీరవంక చూస్తూండి పోయింది గులాబిరంగు "టిష్యూ" చీరె టార్ లైట్ వెలుగులో తళతళమని మెరుస్తూ ఆకర్షణీయంగాఉంది. తనుకావాలని కోరిందా? లేదే? తనుకోరేది వారికౌగిలిలో కరిగిపోవాలనేకాని, ఆ కోరికతీరని కోరికగానే మిగిలిపోయింది. వేణుకంతమాత్రం తనునుగూర్చి తెలియదా? తెలిస్తే అలాబుషిలా ఎందుకుంటారు? ప్చ్! ఇహ ఈ జన్మకు భర్తనుండి భార్యకోరే నిజమైన ప్రేమానురాగాలు లభింపవేమో?" ఆవేదనతో కుంచించుకు పోతున్న విజయ నయనాలనుండి జలపాతాల్లా కన్నీరుకారి ఆమె చెక్కిళ్ళను తడిపివేయ సాగాయి. హాల్లోనుంచి ఈదృశ్యం చూస్తూన్నవేణు హృదయం అంతులేని బాధతో సుళ్ళుతిరిగింది.

X X X X X

తెలతెల వారుతున్నది. బాలభానుడు ఎవరిపంగతి తనకుపట్టనట్టు వేడి కిరణాలను నలుదెసలా ప్రసరింపచేస్తున్నాడు. కలత నిద్రనుండి లేచిన విజయ వంటావిడ వద్ద నుంచి కాఫీ అందుకుంటూ యాధాలాపంగా రోజులాగానే "వారేరి అప్పుడే ఆఫీసుకు వెళ్ళిపోయారా?" అంది. వంటావిడ మౌనంగా మడిచిన ఓతెల్లని కాగితం తెచ్చియిచ్చి తనపనిలోలీనమయింది. విజయ ఖాళీ కప్పును టీపాయ్ మీదనుంచి అదిరేగుండెతో తడబడ అడుగులతో తనగదికెళ్ళి ఎదురుగానున్న సాయిబాబాపటానికి భక్తిపూర్వకంగా నమస్కరించి కాగితం మడత విప్పింది.

...విజయా! నేనునీతో గడిపిన జీవితం నీకుబాగాతెలుసు. ఇన్నాళ్ళు నీదగ్గరదాచి ఉంచిన కొన్నిభయంకర సత్యాలను ఈనాడు నీకుందుంచుతున్నాను. సహృదయంతో అర్థంచేసుకొని ఈ అభాగ్యుని క్షమించు.

(తరువాయి 17వ పుట)

35 సం॥ ల అనుభవం

అనేక వేలమందికి బాగుచేసినాము

వరిబీజములకు [బుడ్డ] బోడ, బుడ్డవ్యాధులకు ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును.

వివరములకు :

రే అండ్ కో రిజిష్టర్డు

ఆసుపత్రి : నయాబస్‌డిపోవద్ద

గౌలిగూడ హైదరాబాదు ఫోన్ : 42870

# వీడని బంధం

( 8వ పుట తరువాయి)

విజయా! జీవితంలో ప్రతివ్యక్తి మరణించేలోపల ఏదోఒక తప్పుచేసి ఉంటాడనే నాఅభిప్రాయం. కానినాలాంటి తప్పు ఎవ్వరూచేసియుండరు. మానవుని జీవిత దశలన్నింటిలోనూ యౌవనదశ ప్రమాద భరిత మయినది. మనిషి ప్రవర్తనను తీర్చి దిద్ది ఆకాశానికెత్తాలన్నా, అధః పాతాళానికి త్రోయాలన్నా దానికే చేతనవును, ఆ దశలో పడగలెత్తేకామాన్ని అదుపులో ఉంచుకోలేకపోతే అది మనిషిని, మనసును కూడా నిలువునా కాల్చిపారవేస్తుంది. అయినా కామాన్ని తీర్చుకునేందుకు అదిసరియైన మార్గంకాదని తెలిసికూడా ఎంతోమందిపతనమయి పోతున్నారు. రబ్బరు కాగితంపై గీచిన నల్లని పెన్సిల్ గీతలనయితే చెరిపి వేయగలుగుతుందే తప్ప చిరిగిపోయిన కాగితాన్ని బాగుచేయలేదు. ప్రవర్తన అనేది తెల్లకాగితం వంటిది. పోనిలే అసలు విషయంలోకి వద్దాము,

స్నేహం అనేది ఎలాంటిదో నిర్వచించడానికి ప్రయత్నించినా వృధానే అవుతుంది మంచిస్నేహితుడు లభించటమనేది భగవంతుడు ప్రసాదించినవరం. అయితే నేనంత భాగ్యానికి నోచుకోలేదు. చెడుస్నేహితుల ప్రభావంతో నేను చెడుతిరుగుళ్ళకు అలవాటుపడ్డాను. కనిపించిన ప్రతి యువతితోనూ కలిసితిరిగాను .. ఫలితంగా చెప్పరాని భయంకరవ్యాధి నన్నంటుకుంది. నాపై ఎంతోనమ్మకమున్న తల్లిదండ్రుల నొప్పించలేక నిన్నుచేపట్టాను. చిన్నవాడైననాతమ్ముడు నందకుమార్ దేవుడిలాంటివాడు. ఎన్నిసార్లోవాడునన్ను హెచ్చరించినా నామనస్సు మారలేదు చివరకు ఎలాగో వాడిమాటవిని డాక్టర్లచుటూ తిరిగాను. ఏమీ లాభం లేకపోయింది మనవివాహం నాటికే నాఆరోగ్యంపూర్తిగా దెబ్బతిన్నది నిన్ను చూచినప్పుడల్లా అంతులేని వ్యధతో కుమిలిపోయేవాడిని నీఆనందంకోసం లెక్కలేనంత వెలపెట్టి చీరెలు, నగలు తెచ్చి యిచ్చేవాడిని కాని వాటివలన నీకు నిజమైన ఆనందం లభించదని తెలుసు. కాని నేనేమి చెయ్యలేని నిర్భాగ్యుడిని. మనం ఇతరులను సులభంగా మోసంచేయవచ్చునని అనుకుంటామేకాని అది ఎంతోకాలం సాగదు. అదే నావిషయంలో నిజమయింది. ఇకనిన్ను మోసం చేయటం యిష్టంలేకనే నా నిష్క్రమణ. నాతుదికోరిక తప్పక నెరవేర్చగలవనే నమ్మికనాకు నీపైఉంది. అప్పుడేనాకు నిజమయిన శాంతిలభిస్తుంది. అన్నివిధాల ఉత్తముడు నందకుమార్. భగవంతునిసాక్షిగా, నీకునాకు ఎటువంటి శారీరక సంబంధంలేదని వాడికితెలుసు. నామాట జవదాటడు నిన్ను సుఖపెట్టగలనేర్పు, నిజమయిన ప్రేమానురాగాలను పంచిఇవ్వగలడు. మన ఈ బంధంనాతో విడిపోకుండా ఎప్పటికీ ఇలాగే "వీడని బంధం"కావాలనే నాకోరిక. మీ యిరువురు సుఖంగా జీవించాలని కోరుతూ___

చదివిన విజయ ఎంతగానో విలపించింది. హఠాత్తుగా ఏడవటంఆపి మెడలో మెరుస్తున్న మంగళసూత్రం దూరంగావిసిరి వేసింది నుదుట కుంకుమ చెరిపివేసింది అప్పుడే అక్కడికి అడుగిడిన నందకుమార్ దుఃఖిస్తున్న విజయవంక బాధాపూరితంగా చూచాడు, నందకుమార్ చూడకుండా ముఖానికి చేతులడ్డు పెట్టుకొంది. సౌందర్యాల రాశియైన విజయ ఆ ఆకారంలో ఉండటం చూడలేకపోయాడు కుమార్. క్రిందబడితళతళమని మెరుస్తున్న మంగళసూత్రం విజయ మెడలోవేసి నుదుట కుంకుమ దిద్దాడు. అప్రయత్నంగా జరిగిన ఈ సంఘటనకు కలవరపడింది విజయ, "నాకంతా తెలుసు విజయా" అంటూ గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. ఎదురుగా నవ్వులు చిందిస్తున్న వేణు ఛాయచిత్రం కేసి చూస్తూ విజయ నందకుమార్ కౌగిలిలో వొదిగిపోయింది. ★

## ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె డి॥ ము॥
కోర్టువారి దివ్య సముఖమునకు

OS 8/67 E P 509/67

వాది : విమ్మగడ్డ వెంకటప్పయ్య

ప్రతివాది : రెబ్బాప్రసాదరావు

గుంటూరు డి॥ రేపల్లె సబ్ డి॥ యిలాకా బేతపూడిగ్రామములోని ప్రతివాది తాలూకు జప్తు అయివేలం కావలసిన స్థిరాస్థి వివరం. డి.నెం. 483_1డి. యం 0_44 సెంట్లుపూరా శేరీమాగానీ భూమి

సర్కారు ధర రు 1000_00

డి నెం. 483_1ఎ. యం 0_94 సెంట్లలో యం 0_44 సెంట్లు శేరీమాగానీ భూమి.

సర్కారు ధర రు 1000_00

| Val | Page | No | Date |
|---|---|---|---|
| 866 | 49 | 40/67 | 16_1_67 తేదీన |

ప్రతివాది రు 1500_00లక్కు దాఖలుపత్రి దక్షిణామూర్తి పేరటికిలాబూచిగాను ప్రతిఫలశూన్యముగాను మోస విధముగాను దావా దాఖలు అయిన దర్మిలా దాగినందుకు సదరు విక్రయము చెల్లనేరదు సదరు విక్రయమునకు వాది లోబడనవసరములేదు.

వేలం తేది 5_2_68

కొర్రపాటి రామమోహనరావు
వాదితరపు అడ్వొకేటు రేపల్లె

enco PROCESS
COLOUR, HALFTONE LINE &
CINEMA SLIDES BLOCK MAKERS
4-4-242/1 Opp : BOMBAY LODGE
SULTAN BAZAR HYDERABAD — 1